ప్రతిపక్షం

www.prathipaksham.in

సోమవారం 20.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 210 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

21 యేండ్లకే పోటీ అర్హత ఉండాలి

అందుకు రాజ్యాంగ సవరణ చేయాలి



- నవ యువతకు అవకాశం ఇవ్వాలి
- వారే దేశాన్ని ముందుకు నడుపుతారు
- 21 యేండ్లకే ఐఏఎస్, ఐపీఎస్ అవుతున్నారు
- ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదిస్తాం
- త్యాగాలకు మారు పేరు ఇందిర కుటుంబం
- దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ కృషి
- రాజీవ్ అడుగుజాడలలోనే రాహుల్ పయనం
- రాజీవ్ సద్భావన యాత్ర సభలో సీఎం రేవంత్
- సద్భావన అవార్డును అందుకున్న సల్మాన్ ఖుర్షీద్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 19: దేశంలో ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 యేండ్లుగా ఉందని, దీనిని 21 యేండ్లకు తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 21 యేండ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. నాడు రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 యేండ్ల నుంచి 18 యేండ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 యేండ్లుగా ఉన్నప్పుడు, ఎన్నికలలో పోటీకి 25 యేండ్లుగా ఉందని, ఓటుహక్కు 18 యేండ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికలలో 21 యేండ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. చార్మినార్ వద్ద ఆదివారం రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభ నిర్వహించారు. మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ మహేశ్‌కుమార్, మల్లు రవి, హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా పోటీ చేసే వయసును 21 యేండ్లకు త్గించేలా అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం ఆమోదిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని

..:: మిగతా 2లో



మా సైన్యం మీరే

తెలంగాణ నిర్మాణమే ముఖ్యం.. అందులో మీరు భాగస్వాములు కావాలి

పదేండ్లుగా ఉద్యోగ నియామకాల మీద గత పాలకులు నిర్లక్ష్యం వహించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కండ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం, ఆ దిశగా ముందుకెళ్లేందుకు సహకారం ఉండాలని తెలిపారు. రైతే దేశానికి వెన్నెముక, అలాంటి రైతుకు అండగా ఉండి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

- ప్రజలకు, రైతులకు మీతో మేలు జరగాలి
- ధరణి చట్టం దొరలకు చుట్టంగా మారింది
- ధరణి స్థానంలో భూభారతిని తీసుకొచ్చాం
- బీఆర్ఎస్ పాలకులు విధ్వంసం చేశారు
- టీజీపీఎస్సీని పునరావాస కేంద్రంగా మార్చారు
- వారి లోపాలను మేము సరిదిద్దుతున్నాం
- నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించండి
- తప్పులు చేస్తే ప్రజలు మీపై తిరగబడతారు
- శిక్షణ పొందిన సర్వేయర్లకు సీఎం రేవంత్ సూచన
- 3,456 మందికి లైసెన్స్‌లు అందజేత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 19: 'మా సైన్యం మీరే, తెలంగాణ నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి' అని శిక్షణ పొందిన సర్వేయర్లకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. త్వరలో గ్రూప్ 3, 4 అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు శిల్పకళా వేదికలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లను సీఎం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం ఐదు శాతంగా ఉందని, జీడీపీలో తెలంగాణ వాటా త్వరలోనే పది శాతానికి చేరాలని అన్నారు. ఉద్యోగులు కష్టపడితేనే, ప్రజల సమస్యలు పరిష్కరిస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని సూచించారు. భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని తెలిపారు. కన్నతల్లిపై ఉన్న మమకారాన్నే తెలంగాణ ప్రజలు భూమిపై చూపించారన్నారు. సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని, గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం కొంతమంది దొరలకు చుట్టంగా మారిందని

..:: మిగతా 2లో

సెలవు

దీపావళి పండుగ సందర్భంగా సోమవారం 'ప్రతిపక్షం, కార్యాలయానికి సెలవు. కావున మంగళవారం సంచిక వెలువడదు. బుధవారం మళ్లీ కలుద్దాం.



అయోధ్యలో 'గిన్నిస్' బుక్ దీపోత్సవం

దీపావళి సందర్భంగా అయోధ్యలో ఆదివారం నిర్వహించిన దీపోత్సవం కన్నుల పండుగగా సాగింది. సరయూ నది తీరాన 26 లక్షల దీపాలను వెలిగించి నిర్వాహకులు సరికొత్త రికార్డు సృష్టించారు. అనంతరం 2,100 మంది పురోహితులు సరయూ నదికి హారతి ఇచ్చారు.

11



'నక్సల్స్ రహిత' జిల్లాలకు మహర్దశ

- 125 నుంచి 11కు తగ్గిన ప్రభావిత జిల్లాలు
- అయా ప్రాంతాలలో మౌలిక వసతులు
- వాటన్నింటినీ అభివృద్ధి మార్గాన నడిపిస్తాం
- వేలాది నక్సల్స్ హింసామార్గం వీడుతున్నారు
- జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 19: దేశంలో 2026 నాటికి నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలించేందుకు మార్గం సుగుమం అవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'లో భాగంగా వందలాదిమంది నక్సలైట్లు ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవడాన్ని తాను స్వాగతిస్తున్నానని అన్నారు. ఆదివారం నాడు ఆయన హైదరాబాద్ లో నక్సల్స్ అంశం, ప్రభావిత ప్రాంతాల

..:: మిగతా 2లో

రాష్ట్ర బంద్‌తో చరిత్ర సృష్టించాం

- ప్రభుత్వాలు ఇప్పటికైనా దిగి రావాలి
- బీసీ రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించాలి
- లేదా 'తెలంగాణ' తరహా ఉద్యమాలు చేస్తాం
- దీపావళి తర్వాత కార్యచరణను ప్రకటిస్తాం
- సహకరించినవారందరికీ ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 19: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలు ఇచ్చిన మొట్టమొదటి పిలుపు చరిత్ర సృష్టించిందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల మాట్లాడారు. ఈ బంద్ ఒక ట్రైలర్ మాత్రమేనని, బీసీ రిజర్వేషన్ల కు రాజ్యాంగబద్ధత కల్పించే వరకు తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని

..:: మిగతా 2లో





మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

- సిద్ధాంతం, విప్లవ మార్గాన్ని వమ్ము చేశారు
- సమాజం వారిని తిరస్కరించి, శిక్ష విధించాలి
- వారిద్దరినీ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నాం
- ఎవరైనా లొంగిపోతే ఆయుధాలు పార్టీకి ఇవ్వాలి
- సంచలన లేఖ విడుదల చేసిన మావోయిస్టు పార్టీ

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్

అక్టోబర్ 19: మావోయిస్టు ఉద్యమానికి వరుసగా ఎదురవుతున్న లొంగుబాటుల నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రముఖ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ అశన్న అధికారుల ఎదుట లొంగిపోయారు, ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంచలన లేఖ విడుదల చేసింది. ఆ లేఖలో మల్లోజులను, వాసుదేవరావును విప్లవ ద్రోహులుగా అభివర్ణించింది. వారిపై తీవ్ర విమర్శలు గుప్పించింది. వారిద్దరు పార్టీ కేంద్ర కమిటీతో ఎలాంటి చర్చ లేకుండానే,

..:: మిగతా 2లో



ఇకపై బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుంది

బిహార్ ఎన్నికలకు ముందు మాయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. లక్నోలో ఆదివారం ఆమె పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇకపై ప్రతి రాష్ట్రంలో ఎక్కడైనా బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని చెప్పారు.

11



మాట వినకపోతే కూతుళ్ల కాళ్లు విరగ్గొట్టండి

మాజీ ఎంపీ ప్రజ్ఞాసింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తల్లిదండ్రులు చెప్పినట్లుగా నడుచుకోని కూతుళ్ల కాళ్లు విరగ్గొట్టాలని సూచించారు. హిందూయేతర కుటుంబాలలోకి తమ కూతుళ్లు వెళ్లకుండా చూసుకోవాలన్నారు.

11

యాదవోంకా ఖదర్.. హైదరాబాద్ సదర్

- నమ్మకానికి మారు పేరు యాదవ సోదరులు
- సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..:: 2లో



మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు

- వారందరినీ జాబితా నుంచి తొలగించాలి
- లేదంటే నిజమైన ఓటర్లను అవమానించినట్లే
- ఈసీని విమర్శిస్తే బీజేపీ నేతలు ఉలిక్కిపడుతున్నారు
- ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది
- ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే
- నవంబర్ 1న భారీ ర్యాలీకి విపక్షాల సన్నాహం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

ముంబై, అక్టోబర్ 19: మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల బోగస్ ఓట్లు నమోదయ్యాయని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే ఆరోపించారు. వీటిని తొలగించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా నిర్వహిస్తారంటూ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. బోగస్ ఓట్లతో ఎన్నికలు నిర్వహించడం నిజమైన ఓటర్లను అవమానించడమే అవుతుందన్నారు. ఎంఎన్ఎస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాను పరిశీలించి నకిలీ ఓటర్లను కనిపెట్టాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ముంబైలో 8 నుంచి 10 లక్షల మంది, థాణె, పుణె,

..:: మిగతా 2లో

